# 'సూర్య' డైరీ ఆవిష్కరించిన సీఐ

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శివరామకృష్ణారెడ్డి 'నేటి దినపత్రిక సూర్య' దినపత్రిక 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను ఎత్తుచూపడంలో ఎల్లప్పుడూ ముందుందని, ఇలాగే ప్రజల పక్షాన నిలబడి వార్తలను చేరవేస్తున్న 'నేటి దినపత్రిక సూర్య' అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో పొదలకూరు రిపోర్టర్ మురళి పాల్గొన్నారు.




నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి


శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 28 జనవరి 2025 | పేజీలు 8


తహసిల్దార్ శ్రావణ్ కుమార్‌కు

## విశిష్ట సేవా పురస్కారం

**గణతంత్రంలో ఆర్డీవో, ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రదానం**



**కావలి, మేజర్‌న్యూస్ :** సేవే పరమార్ధంగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న కావలి తహసిల్దార్ శ్రావణ్ కుమార్‌ను ప్రభుత్వం విశిష్ట సేవా పురస్కారంతో సత్కరించింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో వంశీకృష్ణ, ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి చేతుల మీదుగా తహసిల్దార్ ఈ పురస్కారాన్ని అందుకోగా, సహద్యోగులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాధా రణ బదిలీల్లో భాగంగా -మిగతా 2లో

ప్రజాసమస్యల పరిష్కారంపై

# ప్రత్యేక దృష్టి సారించండి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్ - ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు**

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్‌కలెక్టర్ కార్తీక్, డీఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, జడ్పీ సీఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చరలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.



**అధిక ఫీజులు నియంత్రించండి :ఎఐఎస్ఎఫ్**

జిల్లాలో పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో యథేచ్ఛగా అధికఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మెయి న్స్, నీట్ లాంటి పరీక్షల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులపై -మిగతా 2లో

దావోస్ పెట్టుబడులతో

# స్వర్ణాంధ్ర సాకారం



- వేమిరెడ్డి దంపతులు
- రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గాడిలో పెడుతున్నారు
- ప్రతి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా దావోస్ పర్యటన

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2025 సదస్సు ద్వారా రాష్ట్రానికి అధికంగా పెట్టుబడులు తీసుకువచ్చిన విజనరీ లీడర్, ముఖ్యమంత్రి చంద్రబాబు అని, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డుమెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులపై వారు హర్షం వ్యక్తం చేశారు. దావోస్ పర్యటన సూపర్ సక్సెస్ అయ్యిందని కొనియాడారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. గత పాలకుల వల్ల అదఃపాతాళానికి పడిపోయిన పారిశ్రామిక రంగం.. నేడు కొత్త -మిగతా 2లో

కార్పొరేషన్‌లో కొందరు అధికారులు

# ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు

**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

ప్రజా ఫిర్యాదు వేదికలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి.. కార్పొరేషన్‌లోని కొందరు అధికారుల తీరును తప్పుటపట్టారు.



వివరాలు 2లో

సింగనపల్లి వద్ద

# చిరుతపులి మృతి

లోపల పేజీలో



# 'తెలుగుదేశం'కు భారీ షాక్ !

ఆనం విజయ కుమార్ రెడ్డి సమక్షంలో..

**200 వైసీపీలోకి..**



వివరాలు 3లో

# 'సూర్య ఘర్ బిజిలి యోజన'ను సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. ఈ మేరకు ఆయన వివరాలను తెలియజేస్తూ.. సూర్యఘర్ పథకం ప్రయోజనాలు ప్రజలలోకి అధికారులు, సిబ్బంది తీసుకెళ్లాలని సూచించారు. త్వరలో సోలార్ విద్యుత్‌పై పూర్తిస్థాయిలో అవగాహనా కల్పించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలో పెద్ద ఎత్తున కస్తూర్బా కళాక్షేత్రంలో ఎక్స్‌పో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని, సామాన్య ప్రజలకు కరెంటు బిల్లు తగ్గించుకోడానికి సోలార్ సూర్యఘర్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒక కిలో వాట్ విద్యుత్ ఉత్పత్తి సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని, అందులో 30శాతం సబ్సిడీ లభిస్తుందని వివరించారు. మిగిలిన మొత్తంలో 90 శాతానికి బ్యాంకు ఋణ సదుపాయం ఇస్తుందని తెలియజేశారు. రాబోతున్న వేసవిలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ఇవ్వడానికి ఈ సోలార్ విద్యుత్ ఎంతో అవసరమని తెలియజేశారు. సోలార్ పలకలు ఇంటిపై ఏర్పాటు చేసుకున్నందు వల్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు ఇళ్లు కూడా చల్లగా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం బయట మార్కెట్లో యూనిట్ ధర ఎక్కువ రేటుతో కొని వినియోగదారులకు ఇస్తున్నామని, అదే సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుంటే ఇంటికి సరిపడా విద్యుత్‌ను వాడుకుని మిగిలింది గ్రిడ్‌కు పంపించవచ్చని తెలిపారు. నెల్లూరు నగరంలో 7 వేల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను గుర్తించి 140 కోట్ల రూపాయలతో ప్రభుత్వం వారి ఇళ్లకు ఉచితంగా సోలార్ విద్యుత్ పలకలను బిగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని కమిషనర్ వివరించారు. 25 సంవత్సరాల గ్యారంటీతో ఈ సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు సంవత్సరాలలో మీరు పెట్టే పెట్టుబడి మీకు పూర్తిగా వస్తుందని, మిగిలిన 20 సంవత్సరాలు విద్యుత్తును ఉచితంగా వాడుకోవచ్చని తెలిపారు. సోలార్ విద్యుత్తు ప్రయోజనాల నిజ నిర్ధారణ కోసం పొదలకూరు రోడ్డులోని సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్న వినియోగదారుని ఇంటికి విద్యుత్ ఎస్ఈ విజయన్, నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కలిసి వెళ్లి వారిని సోలార్ విద్యుత్ వినియోగంపై ఎలాంటి లాభాలు వస్తున్నాయని స్వయంగా విచారించామని కమిషనర్ తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగదారుడు మాట్లాడుతూ.. మునుపు మాకు సుమారుగా 1500 నుండి 2200 వరకు బిల్లు వచ్చేదని, సోలార్ వల్ల ఇప్పుడు కేవలం రూ.150లు వస్తుందని తెలిపారని కమిషనర్ వెల్లడించారు.

# సింగనపల్లి వద్ద చిరుతపులి మృతి

### ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం
### గంటసేపు ప్రాణాలతో కొట్టుమిట్లాట



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలం సింగనపల్లి అటవీ ప్రాంతంలో సోమవారం కడప - ఏర్పేడు జాతీయ రహదారిపై ఓ చిరుత పులిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆ చిరుతకు తీవ్ర గాయాలయ్యాయి. దాదాపుగా గంటసేపు ప్రాణాలతో కొట్టుమిట్లాడింది. గాయాలపాలైన చిరుతను కాపాడేందుకు దగ్గరకు పోయేందుకు సాహసించలేదు. గ్రామస్తులు, ప్రయాణీకులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో చిరుతను కాపాడేందుకు ప్రయత్నించగా, అప్పటికే ప్రాణాలు విడిచింది. మర్రిపాడు మండలంలోని కదిరినాయుడుపల్లి, సింగనపల్లి ప్రాంతాల్లో చిరుతపుల్లో సంచరిస్తున్నట్లు కలకలం రేపుతోంది. ప్రతి ఏడాదికి ఒకసారి చిరుతను జాతీయ రహదారులపై మృతి చెందడం పట్ల అటవీ సమీప ప్రాంతాలైన గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత కొన్ని నెలలు ఎక్కడికి తమ్మి పెద్దపులి చిరుతపుల్లో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజ్‌లో బయటపడిన విషయం విదితమే. ఈ తరుణంలో చిరుత గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందడం పట్ల వాస్తవమేనని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ వెలుగొండ ప్రాంతంలో చిరుతలు సంచరిస్తున్న విషయం.. ఈ చిరుత మృతి పట్ల స్పష్టంగా అర్థమవుతుంది. అందువలన అటవీ ప్రాంతంలోకి వెళ్లే పశువుల, గొర్రెల, మేకలకాపర్లు జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

*(మొదటి పేజీ తరువాయి)*



బలవంతంగా ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. సమయ పాలన కూడా పాటించకుండా తరగతులు ఎక్కువసేపు నిర్వహిస్తూ.. విద్యార్థులను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో పదుల సంఖ్యలో విద్యార్థులు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, వెంటనే స్పందించి ప్రైవేటు కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

### కండలేరు ముంపు వాసులకు ఉద్యోగాలు కల్పించాలి :

తెలుగుగంగ ప్రాజెక్టు అంతర్భాగమైన కండలేరు జలాశయం నందు సుమారు 22 గ్రామాల ప్రజలు ముంపునకు గురై ఇళ్లు, భూములు కోల్పోయారని, వీరిలో ఇంకా చాలామందికి ఉద్యోగాలు ఇవ్వాలని, వెంటనే మూడో జాబితా తయారు చేసి అర్హులందరికి ఉద్యోగాలు ఇవ్వాలని కండలేరు ముంపు గ్రామాల నిరుద్యోగులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

గతంలో జివో 98 మేరకు ఉద్యోగాలకు దరఖాస్తు చేయాలనే సమాచారం ముంపు వాసులకు తెలియనందున, ఎటువంటి ప్రచారం చేయనందున చాలా మంది దరఖాస్తు చేయలేదన్నారు. 5494 కుటుంబాల వారు నిరాశ్రాయులైతే అధికారులు ప్రాజెక్టులో ముంపునకు గురైన అందరికి సమాచారం ఇవ్వని కారణంగా మొదటి జాబితాను 168 మంది, రెండవ జాబితాలో 106 మందితో తయారు చేశారని, ఇంకా మిగిలిన అందరితో మూడో జాబితా తయారుచేసి ఉద్యోగాలు ఇవ్వాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు.

### ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 407 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 157 మున్సిపల్ శాఖకు సంబంధించి 32, పోలీసు శాఖలకు సంబంధించి 63, సర్వేకు 35, పంచాయతీరాజ్ శాఖకు 27, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 10 అర్జీలు అందాయి. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### తహసిల్దార్ శ్రావణ్ కుమార్‌కు

# విశిష్ట సేవా పురస్కారం

*(మొదటి పేజీ తరువాయి)*

గత ఆగస్టు నెలలో కావలి తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టగా.. నాటి నుంచి సిటిజన్ చార్టర్ ప్రకారం సమస్య లు పరిష్కరిస్తుండగా, అటు ప్రజలు.. ఇటు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క పౌర సేవలే కాకుండా తన కార్యాలయ ప్రాంగణాన్ని సైతం సుందరంగా తీర్చిదిద్దగా బ్రిటిష్ కాలం నాటి పాడుబడ్డ భావిని సైతం మంచినీటి కొలనుగా మార్చి సందర్శకుల దాహం తీరుస్తున్నారు. 2019 లో నాయుడుపేట డీటీగాను, అనంతరం నెల్లూరు కలెక్టరేట్‌లోను విధులు నిర్వహించగా అక్కడ కూడా ఇదే తరహా సేవలతో అన్ని వర్గాలలోను మంచిపేరు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా 'మేజర్‌న్యూస్'తో మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు చూపిన మార్గంలో ప్రభుత్వ నిబంధనల మేరకు పని చేసుకుంటూ వెళుతున్నట్టు వివరించారు. ప్రభుత్వ పాలసీలకు అనుగుణంగా విధులు నిర్వహించడం తన కర్తవ్యంగా తెలిపారు.

### కార్పొరేషన్‌లో కొందరు అధికారులు..

# ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర కార్పొరేషన్‌లో సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినంలో కమీషనర్ సూర్యతేజతో కలసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు కొందరు, కొంత మందిని చూసి సామాన్య, మధ్య తరగతి ప్రజల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వీధుల్లోకి వచ్చిన రోజు వాళ్ళెవరూ మిమ్మల్ని కాపాడలేరని తెలియజేశారు. కొంతమంది అధికారులు నెల్లూరు లివబుల్ సిటీకి తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. తన నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి ఇళ్లకు వచ్చి కరెంటు కట్ చేస్తాం.. ఇళ్ళు ధ్వంసం చేస్తాం.. అని ఎవరు భయపెట్టినా భయపడకండి.. అంటూ ఆయన భరోసా ఇచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విషయంలో చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదని, పేద, మధ్యతరగతి కుటుంబాల జోలికి వచ్చి, మీ ఇల్లు ధ్వంసం చేస్తాం.. అని వస్తే, మీ మిషన్లకు, ప్రజలకు మధ్య కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉంటాడన్నారు. తన ఆకాంక్ష ఒకటేనని నెల్లూరు లేవబుల్ సిటీగా ఉండాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్‌లో కొంత మంది అధికారులు సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, మీ వేషాలు నెల్లూరు రూరల్‌లో చెల్లవని హెచ్చరించారు. పారిశుధ్యానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను కోరామని, ఇందకు కమిషనర్ సైతం సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# దావోస్ పెట్టుబడులతో స్వర్ణాంధ్ర సాకారం

*(మొదటి పేజీ తరువాయి)*

పుంతలు తొక్కుతూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిద్ధమవుతోందన్నారు. దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎముకలు కొరికే చలిలో తిరుగుతూ.. ఎంతో శ్రమించి పలు కంపెనీలు మన రాష్ట్రానికి తీసుకువచ్చారన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి 5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, సుమారు 50 కంపెనీలు రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించడం సాధారణ విషయం కాదన్నారు. వీటితో దాదాపు 40 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. ఒక్క జూమ్ కాల్‌తోనే మిట్టల్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర విద్య, మానవుని శాఖ మంత్రి నారా లోకేష్‌దన్నారు. ఈనెల 8న విశాఖపట్నంలో 2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయడంలో నారా చంద్రబాబు నాయుడు కృషి, పట్టుదల ఎంతో ఉందన్నారు. ప్రముఖ సంస్థలైన టీసీఎస్ బీపీసీఎల్, రిలయన్స్, గ్రీన్‌కో, ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి అనేక పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయని, నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో త్వరలో మన రాష్ట్రం అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించబోతోందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీలపై పారిశ్రామికవేత్తలను మెప్పించారని చెప్పారు. భేటీ అయిన ప్రతి పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ నెంబర్లతో చర్చించి రాష్ట్రానికి తప్పకుండా వచ్చి పెట్టుబడులు పెడతామని సానుకూలంగా స్పందించారని వివరించారు.

# ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లోనే ఉంటాం

- ఒక్క ఫోన్ కాల్ చేయండి నేనుకానీ, నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కానీ స్పందిస్తాం
- ఎమ్మెల్యేని అనే అహంకారం ప్రదర్శించే వ్యక్తిని కాను
- నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మీ అందరి ఆశీస్సులతో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం ప్రారంభించాడు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని పాత వెల్లంటి గ్రామం నుంచి కొత్త వెల్లంటి గ్రామానికి 60లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డుకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మొట్టమొదటి నుంచి ఈ గ్రామాల ప్రజలు పార్టీలకు అతీతంగా నన్ను గుండెల్లో పెట్టుకున్నారు. గత 3ఎన్నికల్లో ఈ గ్రామాల ప్రజలు నాకు అఖండ మెజారిటీని అందించారు ఈ రోడ్డుకు నా చేతులమీదుగా శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉంది. 6నెలల్లో పాతవెల్లంటి, కొత్తవెల్లంటి గ్రామాల్లో 2కోట్ల 81లక్ష రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు ప్రారంభించారు. మీ అభిమానం, ఆశీస్సులు నాపై ఎల్లప్పుడు ఇలానే ఉండాలి ఆశిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ సుధాకర్, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, పాతవెల్లంటి సర్పంచ్ పాదర్తి రాధ, ఉప సర్పంచ్ కోట శ్రీనివాసులు రెడ్డి, కొత్తవెల్లంటి సర్పంచ్ లక్ష్మమ్మ, టిడిపి నాయకులు కుండా మురళి రెడ్డి,కుండా సురేష్ రెడ్డి, కోట జనార్ధన్‌రెడ్డి, కుండా పద్మాకర్ రెడ్డి, గుడి శ్రీనివాసులు, గుడి సురేంద్ర, వెడిచేర్ల రవీంద్ర, వన్నం ఎర్రయ్య, పాదర్తి చిన్న మస్తానయ్య, తాడిపర్తి రామాంజనేయులు, రాపూరు రత్నం, రాపూరు పద్మాకర్, బెలుమ్ శ్రీనివాసలురెడ్డి, కైపు ఆదిత్యరెడ్డి, జనపల వెంకటరమణారెడ్డి, మారం శ్రీనివాసులురెడ్డి, ఉదయలు రెడ్డి, కైపు కృష్ణారెడ్డి, కైపు నారాయణరెడ్డి, కట్టా ధర్మయ్య, చిరంజీవి, అమవరపు వెంకటేశ్వర్లు, రామారావు, సురేంద్ర, వెంకట సుబ్బయ్య, నవీన్, పవన్, సిపిఎం నాయకులు చెంచయ్య, జనార్ధన్, నారాయణలు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతాం

- జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గిరిజన కుటుంబాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతామని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు అన్నారు. సోమవారం అయినా బ్రహ్మదేవి గ్రామపంచాయతీ గురవయ్య సాల గిరిజన కాలనీలో పర్యటన చేశారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు ఆయన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, సందూరి శ్రీహరి, బోలా అశోక్, మస్తాన్,కిషోర్,సుమన్, చిన్న,శ్రీను,రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య




**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం నారాయణపురం గ్రామంలో ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి.. ఎన్నో సంవత్సరాల నుంచి బస్సు లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల కోరికను తీర్చిన ఎమ్మెల్యే కావలి నుంచి దగదర్తి మండలం నారాయణపురం, అనంతపురం, దామవరం మీదగా నెల్లూరుకి వెళ్లే ఆర్టీసీ బస్సును సోమవారం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసిన ప్రారంభించారు. బస్సు ఎక్కి టికెట్ తీసుకొని కార్యకర్తలు గ్రామస్థులతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే అనంతరం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల నుంచి బస్సులేక ఇబ్బంది పడుతున్న మారుమూల గ్రామాలకు సైతం బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని, దీన్ని ప్రజలు, విద్యార్థులు, రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని ఎమ్మెల్యే కోరారు.

# రహదారి భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి

- ఏకేపీఎల్ సీఈవో జగదీష్ పటేల్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పక పాటించి రోడ్డు ప్రమాదాలుని వారణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదానీ కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జగదీష్ పటేల్ వెల్లడించారు. సోమవారం ఆదాని కృష్ణపట్నం పోర్ట్‌లో రోడ్డు భద్రత వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగులు కార్మికులు ప్రమాదాలను తగ్గించడానికి మెరుగైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు36వ జాతీయ, రహదారి భద్రతా ప్రవర్తన ఎప్పుడూ పని ప్రదేశం యొక్క నిష్క్రమణ ద్వారం వద్ద ముగియకూడదని, ఉద్యోగులు, కార్మికులు వారి ఇళ్లకు చేరుకునే వరకు అది కొనసాగాలని ఆయన తెలిపారు. భద్రత జీవితంలో అంతర్భాగంగా మారాలి, ప్రవర్తన ఆధారిత భద్రత భద్రతా నిర్వహణ వ్యవస్థలకు పునాదిగా మారాలి' అని ఆయన అన్నారు. రహదారి భద్రతపై వివిధ రంగాలలో అవగాహన కల్పించడానికి కృష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ అండ్ సేఫ్టీ బృందం ప్రచురించిన సేఫ్టీ పాకెట్ బుక్‌ను సీఈవో విడుదల చేశారు. రహదారి భద్రతపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో బాగా రాణించిన అదానీ విద్యా మందిర్, అదానీ వరల్డ్ స్కూల్ విద్యార్థులకు, ఆన్‌లైన్ క్విజ్ పోటీలో బాగా రాణించిన ఉద్యోగులు, వ్యాపార సహచరులకు జగదీష్ పటేల్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజన్ బాబు, వెంకటేష్ భాస్కర్, గణేష్ శర్మ, వేణుగోపాల్, మృత్యుంజయ్ రామ్, అనురాగ్ ద్వివేది, రమేష్ బాబు, బాలాజీ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం వసంత పంచమి సందర్భంగా అమ్మవారు సరస్వతి అలంకారంలో దర్శనమిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఉదయం 10 గంటలకు జరుగునని ఈ సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, బలపాలు, రవ్వ లడ్డు ప్రసాదముగా ఇవ్వడం జరుగుతుందని, కావున భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినది అని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

# లోకేష్ యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి

## సంబరాలు జరుపుకున్న పార్టీ నాయకులు




**కందుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర తొలి అడుగు పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి నారా లోకేష్‌కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు కారణమైన నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేటితో రెండేళ్లు పూర్తయిందని, ఈనాటి ప్రజా ప్రభుత్వం ఏర్పడటానికి, జగన్ వైసీపీ పార్టీ తుడిచి పెట్టి పోవడానికి రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజున తొలి అడుగు పడిందని తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో యువత, నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు పడుతున్న కష్టాలను యువగళం పాదయాత్ర ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్న రాష్ట్ర విద్యా, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, యువ నేత నారా లోకేష్‌ని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు వడ్డెళ్ళ రవిచంద్ర బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుమ్మా శివ, బైరపనేని రమణయ్య, బొద్దులూరి కొండలరావు రావుల రవి, మన్నం కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంగళరావునగర్ సచివాలయ సిబ్బంది ఏలాంటి ముందస్తు సమాచారం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు గైర్హాజరైనందున సోమవారం ఎంపీడీవో అప్పాజీ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అందులో భాగంగా జూనియర్ లైన్మెన్ జీ.అనిల్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీ.రవికుమార్, డిజిటల్ అసిస్టెంట్ బీ.మాధవి, మహిళా పోలీసు షేక్ సర్తాజుల్తానాలకు షోకాజ్ నోటీసులు అందజేశారు. నోటీసు అందుకున్న మూడు రోజుల్లో వ్యక్తిగతంగా హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు.

# లోక్ అదాలత్ మీడియేటర్ల శిక్షణ సమావేశాలు




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** వివిధ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో మధ్య వర్తిత్వం వహించే లోక్ అదాలత్ మీడియేటర్ల శిక్షణ సమావేశాన్ని జిల్లా జడ్జి సి.యామిని సోమవారం ప్రారంభించారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవ సదన్‌లో జిల్లా వ్యాప్తంగా కొత్తగా ఎంపికైన 30 మంది మీడియేటర్లకు 40 గంటల శిక్షణ సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. మీడియేషన్ ద్వారా కేసుల పరిష్కారంలో నెల్లూరు జిల్లా అగ్రస్థానం నిలవాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లావ్యాప్తంగా మీడియేటర్ ప్యానల్‌కు ఎంపికైన న్యాయవాదులు విజయవంతంగా శిక్షణ తరగతులు పూర్తి చేసుకోవాలని ఆమె కోరారు. కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వం ద్వారా సంబంధిత కేసులోని వ్యక్తులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే వాణి కార్యక్రమ ఏర్పాట్లను పరివేక్షించారు. మీడియేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించటానికి చెన్నై నుంచి వచ్చిన మధ్యవర్తిత్వం ఉపన్యాసకులైన శశి, పద్మలు మీడియేటర్లు అనుసరించాల్సిన పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ శిక్షణ తరగతులు శనివారం వరకు జరుగుతాయని తెలిపారు.

# ప్రజా సమస్యలే ధ్యేయంగా గ్రీవెన్స్ డేలో పాల్గొన్న మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేకు పలు సమస్యలపై అర్జీదారులు దగదర్తి తహసిల్దార్ కార్యాలయం రావడం జరిగింది. ఈ సందర్భంగా అరాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ప్రజల సమస్యలపై అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించవలసిందిగా తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి అధికార కృషి చేయాలని, అరుహులైన పేదలకు పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే రకంగా వ్యవస్థాయమే తమ జీవన ఆధారం చేసుకుని బ్రతుకుతున్న రైతులు తమకు ఏర్పడిన సూక్ష్మ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడుతోపాటు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన ప్రజలకు ప్రతి సోమవారం ఆహారాన్ని అందించే విధంగా సోమవారం కూడా వారికి ఆహారం అందించి వారితో కూడా కలిసి భోజనం చేశారు.

# బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు పట్ల విజయోత్సవ సంబరాలు

## ఏపీ జెన్కో ప్రాజెక్టులో కేక్ కటింగ్, ర్యాలీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థ అయినటువంటి ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డును ఇవ్వడం పట్ల ప్రాజెక్టులో సోమవారం విజయోత్సవ సంబరాలు జరిగినాయి. ఏపీ ఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్, ఏపీ ఎస్ఈబి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అసోసియేషన్ నాయకులు గుమ్మడి శ్రీనివాసులు, కృష్ణ చైతన్యతోపాటు ఇంజనీర్ల బృందం కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. ఉదయం 9 గంటలకు ఏపీ జెన్కో మెయిన్ గేట్ వద్ద మొదలైన సంబరాలు మధ్యాహ్న వరకు సాగినాయి. ప్రాజెక్టు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ దళాలు నుండి ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ సుధీర్ బాబు గౌరవ వందనం పొందారు. ఏపీ జెన్కో సమస్త మేనేజింగ్ డైరెక్టర్ చక్రధర్ బాబు చేతుల మీదుగా చీఫ్ ఇంజనీరు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డును తీసుకున్నారు. ప్రాజెక్టు గేటు వద్ద నుండి పరిపాలన భవనం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. ఏపీ జెన్కో జిందాబాద్ అంటూ ఇంజనీర్లు తోపాటు కాంట్రాక్ట్ కార్మికులు, భాగస్వామ్య కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ నేపధ్యంలో ప్రాజెక్టులో ఉన్నటువంటి మహనీయుల విగ్రహాలకు పూలమాల వేశారు అనంతరం పరిపాలన భవనం సమావేశ మందిరంలో చీఫ్ ఇంజనీర్‌తోపాటు అన్ని విభాగాల అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అవార్డు రావడం పట్ల అందరు కృషి ఉందని ఇది ఏ ఒక్కరికి సంబంధించిన అంశం కాదని చీఫ్ ఇంజనీరు చెప్పారు. ప్రతి ఒక్కరు సమిష్టిగా పని చేయడం వల్ల ప్రాజెక్టుకు గుర్తింపు వచ్చింది అన్నారు. అదేవిధంగా కేక్ కట్ చేసి సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు. కార్యక్రమంలో ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు భద్రత కల్పించాలని కమిషనర్‌ను వినతి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సిసి ప్రవీణ్ కుమార్‌తో గత శనివారం ఉదయం మేయర్ భర్త జయవర్ధన్ పేషీలో ప్రవర్తించిన తీరును నిరసిస్తూ సోమవారం కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు అందరూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగుల విధులకు ఆటంకం కలగకుండా భద్రతా చర్యలను చేపట్టాలని అసోసియేషన్ సభ్యులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్‌కు విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్క్యమంలో అసోసియేషన్ అధ్యక్షులు పరుచూరి శీనయ్య, చక్రపాణి, ఇనాయితుల్లా, కృష్ణారావు, సభ్యులు ఎన్.కృష్ణకిషోర్, అజయ్, సిహెచ్ రవి, టి.శరత్‌బాబు, జి.రవీంద్ర, మాల కొండయ్య, శరత్ చంద్ర, కోరేశ్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యం : ఎస్ఐ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజాలకు అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యమని పొదలకూరు ఎస్ఐహనీఫ్, సిహెచ్‌సి వైద్యరాలు నజ్మా సుల్తాన్, రాధా అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పొదలకూరు పట్టణంలో పోలీస్ స్టేషన్ నుండి గేట్ సెంటర్, సంఘం రోడ్డు సర్కిల్ వరకు బైక్‌ల మీద హెల్మెట్ ధరించి జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనీఫ్ సిహెచ్సి వైద్యురాలు నజ్మా సుల్తాన్ మాట్లాడుతూ.. నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదన్నారు. రోడ్డు ప్రమాదా లను నివారించేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ద్విచక్ర వాహన దారులు శిర స్త్రాణం ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడప వద్దని, కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ డాక్టర్లు, సచివాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత్రికేయుని పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం బోగోలు మండలం చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఏనుగుల రవిచంద్ర రెడ్డి ఆదివారం కావలి పట్టణంలో జరుగుతున్న గణతంత్ర వేడుకలను ముగించుకొని భూగోలు తన స్వగ్రాములకు వెళుతుండగా మార్గం మధ్యలో ముంగమూరు క్రాస్ రోడ్డు వద్ద వెనుక నుండి లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవిచంద్ర రెడ్డిని స్థానికులు అంబులెన్స్‌లో కావలిలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గాయపడిన సీనియర్ జర్నలిస్ట్ రవిచంద్ర రెడ్డిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ధైర్యంగా ఉండాలి అండగా ఉంటానని వారికి భరోసాను కల్పించారు.

# నేడు హెల్త్ పెన్షన్స్ పునః పరిశీలన : ఎంపీడీఓ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని వివిధ గ్రామాల్లో హెల్త్ పెన్షన్స్ పొందుతున్న 26 మందికి డాక్టర్ల బృందం చేత వారి ఇంటి దగ్గరే నేడు మంగళవారం పునః పరిశీలన చేయడం జరుగుతుందని ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు. ఈ పునః పరిశీలన ఉదయం 9:30 గంటలకు రాజవోలు సచివాలయంలో ప్రారంభమవు తుందన్నారు. తరువాత పెద్దబ్బీపురం, అనుమసముద్రం, ఏఎస్ పేట 1, ఏఎస్ పేట 2, చిరమన, జమ్మవరం, గుంపర్లపాడు, కావలియడవల్లి, శ్రీకొలను, కొండమీద కొండూరు గ్రామ సచివాలయముల నందు వరుస క్రమంలో హెల్త్ పెన్షన్స్ పునః పరిశీలన జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. హెల్త్ పెన్షన్స్ పొందుతున్న పింఛన్ ధారులు మంగళవారం వారి ఇంటి వద్ద ఉండి డాక్టర్ల బృందం చేత జరుగు పునః పరిశీలన కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# బీసీ హాస్టల్ వార్డెన్‌కి ఉత్తమ సేవ పురస్కారం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని పేరేడ్ గ్రౌండ్ నందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో వారి విధులను అంకితభావంతో నిర్వహించినందుకు గాను మండల కేంద్రమైన ఏఎస్పేటలోని బీసీ బాలుర సంక్షేమ అధికారి షేక్ గౌస్ బాషాకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ వార్డెన్‌గా పురస్కారం అందుకున్న షేక్ గౌస్ బాషాను హాస్టల్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# విశ్వబ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడిగా అగర సుబ్రహ్మణ్యం ఆచారిని నియమించారు. నెల్లూరు నగరంలోని స్థానిక కుక్కలగుంటలో నెల్లూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆచారి మాట్లాడుతూ విజయవాడలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర సదస్సునందు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కల 563/73 రిజిస్టర్ నెంబర్‌ను తిరిగి కోర్టు ద్వారా సాధించడం జరిగిందన్నారు. తదనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆర్కాట్ కుమార్ ఆచారి, జిల్లా అధ్యక్షులు అగర సుబ్రహ్మణ్యం ఆచారి, గౌరవాధ్యక్షులు అల్లంపాటి వెంకటరమణాచారి, నగర అధ్యక్షులు చలక చర్ల పిచ్చయ్య ఆచారి, జిల్లా ఉపాధ్యక్షులు శేషయ్య చారి, యువజన కార్యదర్శి వీరాచారి, జిల్లా యువజన అధ్యక్షులు సుమన్ లను ఎన్నుకున్నట్లు తెలియజేశారు. గతంలో గల కార్యవర్గాన్ని రద్దు చేసినట్లు ఇకమీదట జిల్లాలోని ప్రతి



కార్యక్రమాన్ని ఈ కార్యవర్గం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణ జన జరిపిన తర్వాత దామాషా ప్రకారం ఎమ్మెల్యే సీట్లు నామినేటెడ్ పదవులు కేటాయించాలని, చేతివృత్తుల వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.

# విట్స్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని జనతాపేట విశ్వదయ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఆత్మకూరు భక్తవత్సలకు జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ నందు డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాల మోటార్ల పనితీరును మెరుగుపరచడంపై చేసిన విస్తృతమైన పరిశోధనకుగాను ఈ గౌరవం డాక్టరేటా ఆయనకు లభించింది. భక్తవత్సల చేసిన పరిశోధన విద్యుత్ వాహనాల రంగంలో కీలక మలుపు తీసుకురావడానికి దోహదపడుతుందని, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో కళాశాల చైర్మన్, అకడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపల్ తదితరులు భక్తవత్సలను అభినందించారు. భక్తవత్సల తన పరిశోధనలో 'అడ్వాన్స్డ్ ఆక్టివ్ ఫిల్టర్స్ ఫర్ కెమాన్-మోడీ వోల్టేజ్ అండ్ ఆప్టిమైజ్ రి ఫిల్టర్ సైజ్ ఫర్ ఇండక్షన్ మోటారు వెహిక్యుల్ డ్రైవ్స్" అనే అంశాన్ని అధ్యయనం చేశారు. ఈ పరిశోధన విద్యుత్ వాహనాలలో ఉపయోగించే మోటార్ల పనితీరును మెరుగుపరచడానికి కొత్త మార్గాలను సూచిస్తుంది. జేఎన్‌టీయు హైదరాబాద్‌లోని ఇఇఇ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.తార కళ్యాణి, వీఎన్ఆర్వీ, ఈఈఈ టికి చెందిన అకడమిక్ డీన్, ప్రొఫెసర్ ఆఫ్ ఇఇఇ డాక్టర్ కె.అనురాధ భక్తవత్సలకు మార్గదర్శకులుగా వ్యవహరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంకు చెందిన ఇఇఇ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జి.మల్లేశం పరీక్షించి ధ్రువీకరించారు. స్థానిక విట్స్ కళాశాలలో సోమవారం జరిగిన అభినందన సభలో కళాశాల చైర్మన్ రోడ్ల విద్యాధర కుమార్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ దొడ్లరెడ్డి, ఆకడమిక్ ఇన్చార్జ్ డాక్టర్ డి.అఖిల్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శేషయ్య, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ వీవీఎస్ సునీల్ కుమార్, ఎన్.శ్రీనాథ్‌రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# తెలుగు ప్రజల ఆశాజ్యోతి నారా లోకేష్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రినాగా లోకేష్ యువ గళం ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నెల్లూరు నగర ఇంచార్జ్ మామిడాల మధు, కువ్వారపు బాలాజీ, మహిళా నాయకురాలు కప్పిర రేవతి పిట్టి సత్య నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి నేత నారా లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. యువగలం పాదయాత్ర ప్రారంభించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నేడు పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలతో సంబరాలు నిర్వహించామన్నారు. ఆయన పాదయాత్ర నెల్లూరు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారన్నారు వైసిపి రాక్షస పాలనపై పోరాడిన టీడీపి నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టిన ఎంతోమందినీ ఇబ్బందులకు గురి చేశారన్నారు.వారందరికీ నారా లోకేష్ అండగా నిలిచారన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపుమేరకు




యువకులను సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే ఆరు కోట్ల లక్షల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు.గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రానికి ఎలాంటి పెట్టుబడులు తేకపోగా రాష్ట్ర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సంబరాలు చేసుకున్నారాన్నారు.



## ఆత్మకూరు సీఐకు ఉత్తమ అవార్డు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.గంగాధర్ ఉత్తమ సిఐగా ఎంపికై అవార్డును స్వీకరించారు. ఆదివారం భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పి కృష్ణకాంత్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. సిఐ గంగాధర్ విధుల నిర్వహణలో అత్యంత చిత్తశుద్ధిగా చురుగ్గా ఉంటూ శాంతిభద్రతలపరిరక్షణ, నేరాల అదుపు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుంటారు. ఆయన అటు ఉన్నతాధికారుల ఆదేవాలు పాటిస్తూ ఇటు ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తూ ప్రజాదరణ పొందారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం ఉత్తమ సిఐగా ఎంపికచేసి గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డును బహూకరించారు. ఉత్తమ అవార్డు అందుకున్న సిఐ గంగాధర్‌ను స్థానిక పోలీస్ అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు అభినందించారు. ఆయన భవిష్యత్తులో రాష్ట్ర అవార్డు పొందాలని వారు ఆకాంక్షించారు.

## ఉత్తమ పశుసంవర్ధక సహాయకుడు రఫీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంకు చెందిన షేక్ రఫీ ఉత్తమ పశుసంవర్ధఖాఖ సహాయకుడుగా అవార్డు స్వీకరించారు. ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంలో ఏహెచ్ఏగా విధులు నిర్వహిస్తున్న రఫీని జిల్లా యంత్రాంగం ఉత్తమరేహెచ్ఏగా ఎంపికచేశారు. ఆదివారం భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతులమీదుగా రఫీ ఉత్తమ అవార్డు అందుకున్నారు. విధులపట్ల అత్యంత చిత్తశుద్ధి, అంకితభావం కలిగిన రఫీ అప్పారావుపాళెంలో ప్రజల అశేషాదరణ పొందారు. ఆయన సేవలను జిల్లా అధికారులు గుర్తించి ఆయనను ఉత్తమ ఏహెచ్ఏగా ఎంపికచేసి అవార్డు బహూకరించారు. అవార్డు పొందిన రఫీని స్తానిక పశుసంవర్ధక శాఖ సహాయసంచాలకులు డాక్టర్ జయచంద్ర, సాటి ఏహెచ్ఏలు, సిబ్బంది, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందించారు.

## విద్యార్థులకు నగదుపారితోషికాలు : పూర్వవిద్యార్థి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బట్టేపాడులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏ1 పరిక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇదే పాఠశాల పూర్వవిద్యార్థి, యువ సాఫ్ట్‌వేర్ ఇంజీనీర్ తుమ్మల వంశీవర్ధన్ తన స్వంత నిధులను నగదుపారితోషికాలుగా అందజేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వంశీవర్ధన్ విద్యార్థులకు 10వేల రూపాయల నగదును ప్రోత్సాహక పారితోషికాలుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా ఈపాఠశాల పూర్వవిద్యార్థిగా తాను నగదుపారితోషికాలను అందజేశానన్నారు. ఇక ప్రతిఏటా టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 10వేల రూపాయల నగదును బహుమతిగా అందజేస్తానని ప్రకటించారు. తాను ఈపాఠశాలలో అభ్యశించి గట్టిపునాదులు వేసుకున్నానని, అనంతరం ఉన్నత విద్యాభ్యాసం గావించి ఐటి ఉద్యోగిగా నిలిచానన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనలను శ్రద్ధాసక్తులతో అలకించి మననం చేసుకోవాలని, శ్రద్ధాసక్తులతో అభ్యాసం గావించాలని, నేటి ఆధునిక పరిస్థితులకనుగుణంగా సాంకేతిక విద్య పొందాలని, నాణ్యమైన విద్య పొందాలని, దాంతో ఉజ్వల భవిష్యత్తు పొందగలరని వంశీవర్ధన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇ.పెంచలయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఆర్ కాలేజి జాబ్‌మేళా 16మందికి ఉద్యోగావకాశాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని అనంసంజీవరెడ్డి డిగ్రీ కాలేజిలో ఫస్ట్‌సోర్స్ ప్రముఖకంపెనీల ప్రతినిధులచే సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 16మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కాలేజి ప్రాంగణంలో నిర్వహించిన జాబ్‌మేళాలో ప్రతిభ చూపిన 16మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపికచేశారు. వారిని కాలేజి ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసులురెడ్డి, డైరెక్టర్ వి.ప్రసాద్‌లు అభినందించారు. ఈసందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. తమ కాలేజిలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన గావించడంతోపాటు నాణ్యమైన అందించి వారి నైపుణ్యాలను పెంపొందించేలా కృషి చేస్తున్నామన్నారు. జాబ్‌మేళాను తాము ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేయగా తమ కాలేజికి చెందిన 16మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తాము ఇదే విధమైన ఉత్తమ బోధన అందిస్తామని, జాబ్‌మేళాలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఫస్ట్‌సోర్స్ కంపెనీ హెచ్ఆర్ సుమిత్, అనిల్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఏ.రామ్మోహన్‌రెడ్డి, కాలేజి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# కనిగిరి రిజర్వాయర్‌లో భారీ అక్రమ నిర్మాణం తొలగించాలి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** హిందువుల కర్మ క్రతువులు నిర్వహించుకునే ప్రాంతంలో చర్చి నిర్మించడం వలన హిందువులు ఆందోళన చెందుతున్నారని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలో ని వవ్వేరు గ్రామంలో కనిగిరి రిజర్వాయర్ స్థలంను, హిందువులు కర్మకృతులు చేసుకునే స్థలంను ఆక్రమించి భారీ చర్చను నిర్మించుకున్నారు. ఆ ప్రాంతంలో వవ్వేరు గ్రామస్తులు కర్మ క్రతువులు వందల సంవత్సరాలుగా నిర్వహించుకుంటున్నారు. అక్రమ కట్టడాన్ని తెలుగు తమ్ముడు చర్చి కింద మార్చేసి రాజకీయ ముసుగులో దానిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అక్కడ హిందువులు ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం జల వనరుల శాఖ బఫర్ జోన్‌లో సైతం ఇటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు. అయితే ఏకంగా రిజర్వాయర్ లోనే చర్చి నిర్మాణం చేసి ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను దిక్కరించిన సంబంధిత అధికారులు స్పందించలేదు. వెంటనే అక్రమ కట్టడాన్ని తొలగించని పక్షంలో చట్ట వ్యతిరేక చర్య పై లోకాయుక్తలో దావా వేగినట్లు ఈ సందర్భంగా రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘురామయ్య కరుణ సుభాషిని, నాగలక్ష్మి, సుజన, వీర రాఘవులు, అల్లూరు నాగేంద్ర సింగ్, పద్మ, విజయలక్ష్మి, ఏవీసుబ్బయ్య, నారాయణ యాదవ్ పైడిమాని ఆదినారాయణ, చింత గింజల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలతో రీసర్వేలో న్యాయం చేస్తాం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వాస్తవంగా భూములు కలిగి ఉండి రెవెన్యూ రికార్డుల్లో వారి పేర్లు నమోదు కాని రైతులు అందుకు సంబంధించిన సరైన పత్రాలతో వస్తే అలాంటి రైతులకు రికార్డుల్లో వారి పేర్లు నమోదయే లా న్యాయం చేస్తామని రీ సర్వే డిప్యూటీ తహసీల్దారు జహీరాఖాన్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గన్నేపల్లి పంచాయతీలో రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించి రైతుల భూములకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు రైతులు వాస్తవంగా భూములు సాగు చేసుకుంటున్నప్పటికీ సరైన అవగాహన లేని కారణంగా వారి పేర్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాలేదన్నారు. అలాంటి రైతులు తగిన ధువప్రతాలు తీసుకొస్తే వారి పేర్లను రికార్డుల్లో నమోదు చేయిస్తామన్నారు. రీ సర్వే సంబంధించి ఏలాంటి సమస్యలు రైతులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అనూష సర్వేయరు మీరావలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 30 నుంచి ఆలయ జీర్ణోద్ధరణ మహాసంప్రోక్షణ ఉత్సవాలు



**దుత్తలూరు / ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ మహాసంప్రోక్షణ ఉత్సవాలను ఈనెల 30 నుంచి వచ్చేనెల 3వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మాదాల బాబురావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆలయ ఆవరణలో గ్రామ పెద్దలతో కలిసి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయల కాలంనాటి ఆలయం శిథిలాస్థకు చేరుకోగా ప్రభుత్వం మంజూరు చేసిన సీజీఎస్ ఫండ్స్ రూ.33.33 లక్షలు, దాతల అందించి విరాళాలు రూ.కోటితో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ఈ జీర్ణోద్ధరణ మహాసంప్రోక్షణ ఉత్సవాలు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30న భగవత్ అనుజ్ఞ గోపూజా స్వస్తివాచనం, పుణ్యాహవచనం, వాస్తుహెూమము, యాగశాల ప్రవేశం. 31న కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ విష్ణు సహస్ర నామపారాయ ణం, క్షీరాధివాసం, 1న దివ్యప్రబంధ సేవాకాలం, ధ్వజకుంభారాధనము, 2న చిన్నజీయర్స్వామి ప్రవచనాలు, 3న కలశరాధనలు, గర్తవ్యాస, యంత్ర ప్రతిష్టోత్సవాలు, స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా పూజా కార్యక్రమాలకు మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగయ్య, గ్రామపెద్దలు మాదాల తిమ్మయ్య చౌదరి, గోగినేని రామచంద్ర, మేడేపల్లి మాల్యాద్రి, పులివర్తి రమణయ్య, తలసీరామ్, నారాయణ తదితర లు పాల్గొన్నారు.

# బుచ్చి పట్టణ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి తెలిపారు. గ్రీవెన్స్ డే సందర్భంగా బుచ్చి మున్సిపల్ పరిధిలోని 1వ, 15వ వార్డు వాసులు రోడ్లు, డ్రైనేజి కాలువలకు సంబంధించి ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ రానున్న ఆర్థిక సంవత్సరంలో బుచ్చి పట్టణ మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. పట్టణ పరిధిలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు అతి త్వరలోనే చెపడతామని హామీ ఇచ్చారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో కేంద్ర, రాష్ట నిధులు సాధించి బుచ్చి పట్టణాన్ని అభివృద్ధి పరుస్తామన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడుగా చెన్నయ్య



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల బీజేపీ అధ్యక్షుడిగా మోటపూతల చెన్నయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో సీనియర్ అధ్యక్షుడు నెల్లూరు వెంకటస్వామినాయుడు ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యులు చెన్నయ్యను ఏగ్రీకంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. తనను ఎంపిక చేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆవుల రోశయ్య, చల్లా సుబ్బరత్నం, జీ.వెంకటేశ్వర్లు, సయ్యద్ షాజహాన్, దుగ్గయ్య, సునోమియా, సౌందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాఘవయ్యను పరామర్శించిన జనసేన నాయకులు



**అల్లూరు, మేజర్‌న్యూస్ :** అల్లూరు మండలం జనసేన పార్టీ నాయకుడు అందరూ బాబాయ్ అని ప్రేమగా పిలుచుకునే జనసేన నాయకులు పెద్దలు రాఘవయ్యకి రోడ్డు ప్రమాదంలో భుజం ఎముక విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిసి మండల అధ్యక్షుడు కార్తీక్‌శర్మ, నాయకులతో కలసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న మల్లిదేవి బ్రిడ్జి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మల్లి కాలువ బ్రిడ్జి శిధిలావస్థలోకి చేరుకుంటుంది నిత్యం ఆ బ్రిడ్జిపై వందల మంది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. ఆర్టీసీ బస్సులు టిప్పర్లు సైతం చేస్తాయి ఎప్పుడు బ్రిడ్జి కూలిపోతుందని ప్రజలు వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## 5 లక్షలతో బాలాజీనగర్‌లో సీసీ రోడ్డు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బాలాజీనగర్లో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరాజు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన కొలతలను సోమవారం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి నిధులతో బాలాజీనగర్లో పిండిమిల్లు వద్ద నుంచి 176 మీటర్ల పొడవునా సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం త్వరలో రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా యూత్ నాయకుడు శివకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.



# యువగళానికి రెండేళ్లు.. అభివృద్ధి దిశగా అడుగులు

## - వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈతరం యువతకు యువనేత, మంత్రి నారా లోకేష్ ఆదర్శమన్నారు వేమిరెడ్డి దంపతులు. యువగళం పాదయాత్ర తలపెట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు విడుదల చేసిన ప్రకటనలో ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి శుభాకాంక్షలు తెలిపారు. గూగుల్, టిఎస్‌సి మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్ లాంటి దిగ్గజ పారిశ్రామిక సంస్థలు మన రాష్ట్రంలో 6.33లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేలా ఒప్పించి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారని ప్రశంసించారు. ఇటు కుప్పం నుంచి అటు విశాఖపట్నం వరకు సాగిన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా లోకేష్ పరిణితి చెందిన నాయకులుగా రాటు తేలారని కొనియాడారు. రాష్ట్రంలోని 97 నియోజకవర్గాలను కవర్ చేస్తూ లోకేష్ పాదయాత్ర సాగితే అందులో 90 శాసనసభ స్థానాలు అభ్యర్థులు గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చేందుకు దోహద పడిందన్నారు. ఓ వైపు మందుటెండలు మరో వైపు జోరు వర్షాలు లాంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని సాధించిన కార్యసాధకుడని నారా లోకేష్‌ని ప్రశంసించారు. అడుగడుగునా ఆంక్షలు, అరెస్టులు లాంటి నిర్బంధాలను సైతం ఎదుర్కొని 226 రోజులలో 3వేల132 కిలోమీటర్లు కాలి నడకన 2వేల 97 గ్రామాల ప్రజల సాధక బాధలు వింటూ సాగిన యువగళం పాదయాత్రను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ప్రక్షాళన యాత్రగా అభివర్ణించారు. వేమిరెడ్డి దంపతులు. ప్రస్తుతం విద్యా, ఐటి శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కోసం లోకేష్ చేస్తున్న కృషి ఆయన పాలనా దక్షతకు అద్దం పడుతున్నాయని వేమిరెడ్డి దంపతులు యువగళం యాత్ర రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అభినందించారు.






సూర్య

**విలేకర్లు కావలెను**

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాలెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సివిడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**


# భూమి కోసం.. గ్రామస్థుల ఆందోళన



- స్థానికేతరులకు కేటాయిస్తే ఒప్పుకోము
- తహసీల్దారుకి విన్నవించిన అక్కమాంబాపురం గ్రామస్తులు

**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని జోరేపల్లి పంచాయతీ పరిధిలోని అక్కమాంబపురం గ్రామస్తులు సోమవారం రాపూరు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన సర్వే నెంబరు 67లో దాదాపు 200ఎకరాల మేత పోరంబోకు భూములలో 160 ఎకరాల భూమిని పేదలకి గతం లోనే ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిందన్నారు. మిగిలిన 40 ఎకరాల భూమిని కూడా భూమిలేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాల్సిందిగా కోరారు. అలా కాకుండా స్థానికేతరులకు భూమిని కేటాయిస్తే గ్రామస్తులు ఒప్పుకొనే పరిస్థితి లేదన్నారు. గ్రామానికి చెందిన వంగపాటి అంకయ్యకి 10 ఎకరాల పట్టా భూమి, 5 ఎకరాల పట్టా లేని భూమి వెరసి 15ఎకరాల భూమి ఉండగా మళ్ళీ 2ఎకరాల భూమిని కేటాయించడం సరి కాదన్నారు. అలాగే వేరే గ్రామాలకు చెందిన వారికి మా గ్రామ భూమలని కేటాయిచడం కూడా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు గ్రామస్తులు తహసీల్దారుకి వినతిపత్రం అందజేశారు.



మా గ్రామంలో చాలా మంది భూమి లేని నిరుపేదలు ఉన్నారు. వారికి తలో ఏకరం భూమి ఇస్తే బ్రతుకు జీవనం కల్పించిన వారవుతారు. కాబట్టి ప్రభుత్వం మా గ్రామ పేదలకి ఉన్న 40 ఎకరాల ప్రభుత్వ భూమిని పంచవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**పంచేటి లక్ష్మయ్య**



ఎప్పటి నుంచో మేము సాగు చేసుకొంటున్న భూమిని వేరే గ్రామాల వ్యక్తులకి కేటాయించడం ఎంతమాత్రం సబబు కాదు. కావున అధికారులు మా గ్రామంలోని ఎస్సీ ఎస్టీ బీసీలకు ఆ భూమిని కేటాయించ వలసినదిగా కోరుతున్నాను.

**తంభిశెట్టి పెంచల నర్సయ్య**



మా ఆయన బ్రతికుండగా 4ఎకరాల భూమి వుండేది. అందులో బావి త్రవ్వించుకొని పంటలు కూడా పెట్టుకొనే వాళ్ళం.. ఇప్పుడు ఆయన మరణించాక ప్రభుత్వ భూమి అని సాగు చేస్తున్న మాకు కాకుండా వేరే వారికి ఇస్తామనడం ఎంత మాత్రం సరికాదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు పట్టాలు ఇప్పించ వలసినదిగా కోరుతున్నాను.

**బత్తిన సుబ్బమ్మ**

# తహసిల్దార్‌కు శ్రీరామకృష్ణ ఉత్తమ అవార్డు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల తహసిల్దార్ డి.శ్రీరామకృష్ణకు ఉత్తమ తహసీల్దారుగా ఎంపికై ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ మేరకు ఉత్తమ తహసిల్దారుగా పురస్కారం పొందిన డి.శ్రీరామకృష్ణను ఏఎస్ పేట మండల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీరామకృష్ణకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిటి సతీష్, ఆర్ఐ మస్తాన్ వలీ మండలంలోని వీఆర్వోలు, ఏఎస్ఓ రాజేంద్ర, కంప్యూటర్ ఆపరేటర్ విశ్వ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారికి జరిమానా విధించండి

## - కమిషనర్ సూర్య తేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తూ వీధులను గార్బేజ్ పాయింట్లుగా మారుస్తున్న స్థానికులను గుర్తించి వారికి భారీ జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా స్థానిక 10వ డివిజన్‌లోని 4 సచివాలయాల పరిధిలోని కోదండరామపురం, కృష్ణ మందిరం, ఉస్మాన్ సాహెబ్ పేట, బ్రాహ్మణ సేవా సమాజం, రామ చంద్రాపురం, శివాలయం, బాబు గిరిజన కాలనీ ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జనావాసాల మధ్య అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి పన్నులు వసూలు చేయాలని తెలిపారు. డివిజన్ పరిధిలోని చెత్తకుండీలు పాతవాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డివిజన్ వ్యాప్తంగా డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.స్థానిక మద్రాస్ బస్టాండ్ కూడలి ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ సమీపంలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించారు.



క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రతి ఒక్కరికి టోకెన్ విధానం ద్వారానే ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు 8/2, 8/3 వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు, శానిటరీ ఇన్స్పెక్టర్ కు షోకాజు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఆరోగ్యశాఖ అధికారి చైతన్య, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలపై పోలీసులు అవగాహన

## ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను ధరించాలి : నగర డిఎస్పీ సింధు ప్రియా




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రహదారి ప్రమాదాలపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని నగర డీఎస్పీ సింధు ప్రియా తెలిపారు. ట్రాఫిక్ నార్త్ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ ధరించి వాహనదారులకు అవగాహన కల్పించారు. గమ్యానికి చేరుకునే విధంగా వాహనదారులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శంభు కులస్తులను ఎస్సీలో చేర్చడం అన్యాయం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం అల్లూరు మండలానికి చెందిన జై భీమ్ నాయకులు సాల్మన్ రాజు సోమవారం కావలి ఆర్డిఓ ఎస్.వంశీకృష్ణను కలిసి శంభుకులస్తులు రెడ్లకు సంబంధించిన వారిని గత ప్రభుత్వం ఎస్సీ కులములో చేర్చిందని ఇది ఎస్సీ కులస్తులకు అన్యాయం జరిగిందని, గతంలో కూడా ఎన్నోసార్లు అర్జీలు సమర్పించినప్పటికీ అధికారులు వీటి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టలేదని అవసరమైతే ఉద్యమం చేస్తామని శంభు కులస్తులను ఎస్సీలుగా చేర్చడం సరికాదని ప్రభుత్వ అధికారులకు సూచించారు.అలాగే సుమారు 400 మంది పైగా ఎస్సీ కుల సర్టిఫికేట్ తీసుకొని ఉద్యోగాలు చేస్తున్నారని వారిపై కూడా సమగ్ర విచారణ జరిపించి శంభు కులస్తులను ఓసీలు గానే గుర్తించాలని, ఎస్సీలకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసం కాదని, ఈ విషయంపై ప్రభుత్వంతో ఎంత కైనాపోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు జై భీమ్‌కు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశుపెంపకంలో మెళుకువలు పాటించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పశువుల పెంపకంలో రైతులు, పశువుల యజమానులు తగిన మెళుకువలు పాటించాలని, పశువులకు వ్యాధులు సోకితే తాస్కారం లేకుండా శ్రద్ధతో చికిత్స చేయించాలని ఆత్మకూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయసంచాలకులు డాక్టర్ ఎస్.జయచంద్ర కోరారు. సోమవారం మండలంలోని వాసిలిలో పశుఆరోగ్యశిబిరాన్ని ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ చెలికా రమాహరిబాబు, అదే గ్రామానికి చెందిన మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి ప్రారంభించారు. ఈ శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని చౌదరి కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం పశువుల చికిత్సలకోసం గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. డాక్టర్ జయచంద్ర మాట్లాడుతూ పశువులకు తగినంత మేతా,నీరు అందించాలని, అవసరమైన దాణా ఇవ్వాలని, రోగనిరోధక మందులు వేయించాలని, ఏదేని వ్యాధులు సోకితే వెంటనే చికిత్స చేయించాలని సూచించారు. ప్రభుత్వపశుపధకాల అమలును ఆయన వివరించారు. మేలైన పశుగ్రాసపెంపకం, పశు యాజమాన్యపద్ధతులు, వివిద రకాల వ్యాధులు, నివారణ చర్యలు, వ్యాధినరోధక టీకాలు తదితర అంవాలగురించి డాక్టర్ జయచంద్ర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 575 గొర్రెలు, మేకలు, 323గేదెలు, 115లేగదూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. 27 గర్భకోశవ్యాధి పశువులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు, పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# రంగనాధుని హుండీ ఆదాయం రూ.7,12,789

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరం, రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్ప గిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు జనవరి 10న వైకుంట ఏకాదశి సందర్భంగా తాత్కాలిక క్లాత్ హుండీలు ఏర్పాటు చేయడం జరిగింది. జనవరి 27న ఉదయం 10.00 గంటలకు తాత్కాలిక క్లాత్ హుండీలు ఓపెన్ చేసి భక్తులు వేసిన కాలుకలు లెక్కించగా రూ.7,12,789/-లు వచ్చాయి. గత సంవత్సరం వైకుంట ఏకాదశి తాకాలిక క్లాత్ హుండీ కాను కలు రూ.6,77,684/-లు వచ్చినవి అని దేవస్థానం అధికారులు తెలిపారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రూ.35,105/-లు పెరిగిందని హుండీ లెక్కింపు పర్యవేక్షణ కొరకు శ్రీధర్ నాయుడు, కార్యనిర్వహణాధికారి, శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, పూడి పర్తి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, దేవస్థాన చైర్మెన్ మంచికంటి శ్రీనివాస రావు, ధర్మకర్తల మండలి సభ్యులు మాధవి, పద్మజ, శ్రీనివాసులు, దొరస్వామి, ఎక్స్-అఫీషియో మెంబర్, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, సంతపేట సిబ్బంది, భక్తులు, సిబ్బంది హాజరు కావడం జరిగిందని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి తెలిపారు.



## రెండు లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ దేవత కనేటమ్మ తల్లి ఆలయం వద్ద అభివృద్ధి పనులు సోమవారం ప్రారంభం కావడం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికార పార్టీ నాయకులు నిర్ణయం తీసుకోగా రెండు లక్షల రూపాయలతో ప్రతిపాదనలు తయారై ఆమోదం పొందగా పనులు చేశారు. చాలాకాలంగా ఈ గుడి వద్ద మట్టి రోడ్డు మాత్రమే ఉంది. అధికార పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగింది. సాయంత్రం కల్లా రోడ్డు నిర్మాణం పూర్తయింది. నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు చేశారు. గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.



## వ్యక్తి బైండోవర్



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం అనుముసముద్రం వినాయక సెంటర్‌కు చెందిన కట్ట నాగేంద్ర అనే వ్యక్తిని మంగళవారం తహసిల్దార్ డి.శ్రీరామకృష్ణ వద్ద బైండోవర్ చేయించారు. గతంలో సారాయి తయారు చేస్తున్న కేసులో కట్ట నాగేంద్ర ఉన్నారని ఈ మేరకు ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ టీవీ రమణమ్మ ఆధ్వర్యంలో తాహసిల్దార్ వద్ద ముందస్తుగా బైండోవర్ చేయించినట్లు సిఐ తెలిపారు ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని నాగేంద్రకు ఆదేశించారు.

## సౌండ్ సిస్టమ్, స్టేషనరీ వితరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని జీ.అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాలకు సోమవారం పూర్వ విద్యార్థులు రూ.10వేల విలువైన సౌండ్ సిస్టం, స్టేషనరీ అందజేశారు. పూర్వ విద్యార్థుల తరుపున సునీల్ ఉపాధ్యాయులకు సామాగ్రిని అందజేశారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. పూర్వ విద్యార్థుల చేయూతను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాబురెడ్డి, ఉపాధ్యాయుడు పణిరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జలదంకిలో జోరుగా కొనసాగుతున్న బెల్ట్ షాపులు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలో బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతుంది. జలదంకిలో మద్యం షాపు ఉన్న బెల్ట్ షాపులు, అక్రమంగా, అనాధికారకంగా విక్రయించే వ్యక్తులు దాదాపు 30 మంది ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల మండలంలో ఎక్సైజ్ అధికారులు మండలంలోని పలు పంచాయతీలో మద్యం విక్రయిస్తున్నట్లు విలేకరులకు సమాచారం అందిస్తున్నారు. మండల కేంద్రమైన జలదంకి లో మాత్రం అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న వారి గురించి ఎందుకు సమాచారం అందించలేదు. మండల కేంద్రమైన జలదంకిలో మాత్రం వివిధ రకాలుగా మద్యంను అనధికారికంగా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలుస్తుంది. ఈ విషయంపై ఎక్సేంజ్ అధికారులకు తెలిసిన పట్టించుకోవడంలేదని విమర్శలు వినవస్తున్నాయి. ఎప్పటికైనా కావలి ఎక్సైజ్ అధికారులు స్పందించి మండల కేంద్రమైన జలదంకిలో జరుగుతున్న మద్యం అనధికార విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ



**కోవూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సూచనల మేరకు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రంగనాథ్ గౌడ్ వారి సిబ్బందితో సచివాలయం మహిళా పోలీసులు మహిళలతో కలసి తాలూకా ఆఫీస్ ప్రాంగణం నుండి బజారు సెంటర్ వరకు బైక్ పై హెల్మెట్ పెట్టుకొని హెల్మెట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం బజారు సెంటర్లో మానవహారం చేపట్టారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలుప్రజలకు వివరించారు.

## ఘనంగా శ్రీనివాస కాలేజీ పదోవ వార్షికోత్సవం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి రోడ్‌లో ఉన్న శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల పదో వార్షికోత్సవాన్ని సోమవారం జమ్మలపాలెం ఎస్వీఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు అనంతరం ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్య ప్రాధాన్యతను గురించి క్షుణ్ణంగా వివరించారు. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురుబాల మాల్యాద్రి మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ యొక్క బావి తరాలను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కల్లగుంట మధుబాబు నాయుడు, కరస్పాండెంట్ బట్టి అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ బి మాలకొండయ్య, డైరెక్టర్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను పంపిణీ చేశారు.

# మృతుల కుటుంబాలకు కంచి ట్రస్ట్ ఆర్థికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన ఎనిమిది కుటుంబాలవారికి 10వేలరూపాయలవంతున 80వేలరూపాయలను శ్రీ సాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి సోమవారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజికసేవాకార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నారు. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్రారథాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేలరూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు,10వేలరూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతలత్రాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 3వవార్డుకు చెందిన షేక్ షకీలా, 5వవార్డుకు చెందిన పొదిలి నడిపినరశింహులు, 9వవార్డుకు చెందిన పాలంకి మంజుల, చలమల శివారెడ్డి, కోలగట్ల బ్రహ్మయ్య, 19వవార్డుకు చెందిన రాగి పెంచలమ్మ, 20వవార్డుకుచెందిన నాగులూరు రమణయ్య, 22వవార్డుకు చెందిన కోటకొండ రోశమ్మ కుటుంబాలను పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయలవంతున 80వేలరూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్ద్ర హృదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, అచ్చోలు నరశింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డులు, పెన్షన్లకోసం ఎదురుచూపులు

- ప్రభుత్వం నుండి విడుదల కాని ఉత్తర్వులు
- నిబంధనలు సడలించిఅర్హులందరికీ న్యాయం కోరుతున్న జనాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నూతనంగా రేషన్‌కార్డులు, వివిధ రకాల పెన్షన్లకు అర్హులైన వారు ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులకోసం ఎదురు చూస్తున్నారు. దరఖాస్తులు చేసుకోవాలంటూ సోషల్‌మీడియాలో అప్పుడప్పుడూ కన్పిస్తుందేకానీ ఇంకా ప్రభుత్వం తగిన ఉత్తర్వులివ్వలేదు. అర్హతల నియమావళిని కూడా విడుదల చేయలేదు. అయితే వివిద పెన్షన్లు, రేషన్‌కార్డులు, సంక్షేమకార్యక్రమాల మంజూరులో అర్హులందరికీ న్యాయం చేయాలని, గతప్రభుత్వంలోఉన్న నిబంధనలను సడలించాలని వివిద వర్గాల ప్రజలు కోరుతున్నారు.గత ప్రభుత్వ నిర్ణయాలు అమలు చేస్తే ఇబ్బందికరమని కొందరు, కొన్ని నిర్ణయాలు అమలుచేయకుంటే ఇబ్బందికరమని మరి కొందరు అభిప్రాయపడ్డారు. 20సంవత్సరాలకు క్రితం ప్రభుత్వం డిఫారం పట్టాగా రైతులకు ఇచ్చిఉంటే అలాంటివారికి ఫ్రీహోల్డ్ అంటూ వైసిపి ప్రభుత్వం పలువురు రైతులకు ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆ భూములను విక్రయించుకోవచ్చని, రిజిస్టర్ చేసుకోవచ్చని నిర్ణయించారు. దాదాపు ఏడాదిక్రితం ఈ పర్టిఫికేట్లు ఇవ్వడంతోపాటు ఆన్‌లైన్‌లో ఆయా పొలాలకు సంబంధించి గత ఏడాది ఫ్రీహోల్డ్ చేయబడిందని నమోదు చేశారు. కానీ తీరా చూస్తే ఈ నూతన ప్రభుత్వం ఫ్రోహోల్డ్ అంశాన్ని పెండింగ్‌లో ఉంచింది. దాంతో ఆ సర్టిఫికేట్లు పొందిన రైతులు తీవ్ర నిరాశకుగురై ఆవేదన చెందుతున్నారు. తమకు 20సంవత్సరాలకు ముందు ఇచ్చిన డిఫారం పట్టాలు శాశ్వతపట్టాలుగా మారనున్నాయని సంబరపడ్డ రైతులు దిగాలు చెందిన ఉన్నారు. ప్రభుత్వం ఈవిషయమై పరిశీలించిన కొత్తగా ఇవ్వకున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు ఇచ్చివారికి చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## పెన్షన్లకు గత ప్రభుత్వ నియమాలు పాటించవద్దు

వివిద రకాల పెన్షన్ల కొనసాగింపు, మంజూరుకు గత వైసిపి ప్రభుత్వ నియమాలు అమలుచేయవద్దని, చాలామంది తీవ్రంగా నష్టపోతారని అనేకమంది పెన్షనర్లు, పెన్షన్‌కు అర్హులైనవారు కోరుతున్నారు. గత ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న రైస్‌కార్డుదారులందరూ అర్హులు కాగా విద్యుత్ వినియోగం నెలకు 300యూనిట్లుకన్నా అధికంగా ఉందని, ఇంటికొలతలు అధికంగా ఉన్నాయని, నాలుగుచక్రాల వాహనాలున్నాయని, కుటుంబసభ్యులు ఆదాయపన్నులు చెల్లిస్తున్నారంటూ అనేకమందిని అనర్హులుగా చేసి పెన్షన్‌లు రద్దుచేశారు. అర్హులు నూతనంగా దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా చేశారు. దాంతో అందరూ లబోదిబో అంటూ తీవ్ర ఆవేదనకు గురికాగా పెన్షన్లను రద్దుచేసి పలువురికి వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ తెలుగుదేశం నాయకులు గగ్గోలు పెట్టారు. కాగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం అదే నియమాలను అమలుచేయనుందని, అనర్హులంటూ పలువరి పెన్షన్లకు ముప్పురానుందని, కొత్తగా పెన్షన్ల మంజూరుకు గత నిర్ణయాలు, నియమాలు పాటించనున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గత నిర్ణయాలు అమలు ఉంటుందా లేదా, తాజా నిర్ణయాలా అనేది ప్రభుత్వం నుండి సచివాలయాకు ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదంటున్నారు. ఏదేమైనా అర్హులకు నియమావళి అంటూ రైస్‌కార్డుదారులకు నూతన పెన్షన్లు మంజూరుకాకున్నా, ప్రస్తుతం ఉన్న పెన్షన్లు రద్దయినా అనేకమంది నష్టపోయేపరిస్థితి, ఆందోళనకు గురయ్యే పరిస్థితి, అలజడి చెలరేగే పరిస్థితి ఉంటుందని, ప్రభుత్వం పునరాలాలోచించి గతంలో తెలుగుదేశం అమలుచేసిన నియమావళినే ప్రాతిపదికన తీసుకోవాలని, వైసిపి నియమాలు అమలుచేయరాదని, సాధారణ, మద్య తరగతి కుటుంబాలవారు కూడా విద్యుత్ 300యూనిట్లకన్నా అధికారంగా వినియోగించుకునే పరిస్థితి ఉంటుందని, బిడ్డలు చదువుకుంటూ కనీస అవసరాలను వాడుకూటుంటారని, అలాంటివారిని గమనించాలని, ఆంక్షలపేరుతో పెన్షన్లు రద్దుచేయారాదని అనేకమంది కోరుతున్నారు.

## టిడ్కోగృహాలు మంజూరైనవారికి పట్టాలివ్వాలి

గతంలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో నిర్మించిన టిడ్కోగృహాల నిర్మాణాలను పూర్తిచేసి లాటరీ విధానంలో లబ్దిదారులకు కేటాయించారు. గత వైసిపి ప్రభుత్వం వాటిని గురించి పట్టించుకొనకుండా ఎన్నికలు సమీపించే పరిస్థితిలో మళ్ళీ గృహాలను కేటాయించారు. అయితే ఆత్మకూరులో చూస్తుంటే 1050 గృహాలు కాగా ఇప్పటివరకు ఐదారువందలమంది అక్కడకు నివాసాలు మార్చుకున్నారు. గతంలో చెప్పిన విధంగా అక్కడ గుడి,చర్చి,మశీదు, పార్కు, స్కూలు, అంగన్‌వాడీ కేంద్రం తదితరాలను ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించారు. పార్కుకు సంబంధించి మెటీరియల్ కూడా అక్కడకు చేర్చారు. అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం వాటి గురించి ఆలోచించిన పాపానపోలేదు. కాగా కొన్ని గృహాలు ఖాళీలుండగా అర్హులు కొందరు దరఖాస్తు చేసుకున్నారు.

## కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడిగా మేకపాటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని నర్రవాడ గ్రామానికి చెందిన మేకపాటి మాల్యాద్రినాయుడు రాష్ట్ర సౌత్ జోన్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడిగా సోమవారం ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. తనను రాష్ట్ర సౌత్ జోన్ కన్స్యూమ ర్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యకుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కూడారి తిరుపాలు, రాష్ట్ర కార్యదర్శి ఉదయ్కుమార్, సంస్థ సభ్యులకు ప్రత్యక కృతజ్ఞతలు తెలియచేశారు. సంస్థ సభ్యులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వినియోగదారుల శ్రేయస్సు కోసం తమవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎస్ఈఐఎల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం కృష్ణపట్నం గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం జరిగింది. నెలవారి వైద్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణ వ్యాధులతోపాటు వివిధ రకాల రోగాలకు ఉచితంగా వైద్య సేవలు చేశారు. సంచార వైద్య వాహనం ద్వారా కార్యక్రమాన్ని చేశారు. సుమారు 150 మందికి పైగా వైద్యం పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరంలో నట్టలు నివారణ మందు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం మామిడిపూడి గ్రామం నందు ఉచిత పశు ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో 250 పశువులకు ఉచితంగా వైద్య సేవలు ప్రభుత్వం అందించింది. పశువైద్య బృందం అధికారులు డాక్టర్ శివతేజ రెడ్డి, గోవర్ధన్, సిబ్బంది వైద్య సేవలు చేశారు. ఈ సందర్భంగా పశు వైద్య అధికారులు మాట్లాడారు. అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## బస్ షెల్టర్‌లో వ్యక్తి మృతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో ఉన్న బస్ షెల్టర్లో సీతారామపురం మండలం బసినేనిపల్లి గ్రామానికి చెందిన కె.వెంకటయ్య(65) సోమవారం మృతిచెందాడు. అనారోగ్యంతో బాధపడతున్న ఆయన మూడు రోజుల క్రితం నెల్లూరులో వైద్యం చేయించుకుని ఉదయగిరికి వచ్చాడు. మూడు రోజులుగా భార్య వెంకటమ్మతో కలిసి బస్ షెల్టర్లో ఉంటున్నాడు. ఈ తరుణంలో సోమవారం కూర్చొన్నచోటే మృతిచెందాడు. అనారోగ్యం కారణంగానే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.